www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 23 జనవరి 2023

రాష్ట్రస్థాయిలో జిల్లాకు ద్వితీయ స్థానం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కడపలో జరిగిన రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాల్లో ద్వితీయ స్థానాన్ని పొందిన చిత్తూరు జిల్లా గోనుగూర్ జెడ్పి హైస్కూల్ విద్యార్థులకు, వారికి కోచింగ్ ఇచ్చిన ఉపాధ్యాయులు మధుకుమార్‌కు జిల్లా జేవివి కార్యవర్గ అభినందనలు తెలిపింది. చెకుముకి పోటీల్లో జిల్లాకు రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం రావడం పట్ల అభినందనీయమని పేర్కొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న జెవివి నాయకులు

క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్

మంత్రి ఆర్కే రోజా

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుపతిలో శ్రీనివాస స్పోర్ట్స్‌కాంప్లెక్స్ ఆవరణలో నిర్వహించిన 66వ రాష్ట్రస్థాయి రోల్ బాల్ క్రీడాపోటీలు రసవత్తరంగా జరిగాయి. ఈ పోటీలను రాష్ట్ర నలుమూలలు నుండి అన్ని జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ రాష్ట్రస్థాయి పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర పర్యాటక, క్రీడా, సాంస్కతిక మరియు యువజనాభివద్ధి శాఖా మంత్రి ఆర్కే రోజా హాజరయ్యారు. మంత్రి రోజా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత క్రీడలపట్ల ఆసక్తి చూపడం వల్ల మంచి శారీరక దారుఢ్యం, క్రమశిక్షణతో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించు కోవచ్చనని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించడానికి అన్నివిధాల సహాయసహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటిగా నిర్వహించిన రోల్‌బాల్ టోర్నమెంట్ క్రీడాకారులు, ప్రేక్షకులు కేరింతల మధ్య ఆద్యంతం ఉత్సాహభరితంగా జరిగాయన్నారు. అంతర్-17 బాలుర రోల్‌బాల్ చాంఫియన్ షిప్‌ని చిత్తూరు జిల్లా జట్టు 6- 3 స్కోర్ తేడాతో విశాఖపట్నం జిల్లా జట్టుపై ఘన విజయంతో ట్రోఫీని కైవసం చేసుకుంది. అంతర్- 17 బాలికల విభాగంలో ప్రథమస్థానం కష్ణాజిల్లా, ద్వితీయ స్థానం నెల్లూరు జట్టు, అంతర్- 14 బాలురుల విభాగంలో ప్రథమ స్థానం చిత్తూరు జట్టు, ద్వితీయ స్థానం కష్ణాజిల్లా జట్టు, అంతర్- 14 బాలికల విభాగంలో ప్రథమ స్థానం కష్ణాజిల్లా జట్టు, ద్వితీయ స్థానం నెల్లూరుజిలా జట్లు గెలుపొందాయి. విజేతలకు మంత్రి రోజా చేతుల మీదుగా క్రీడాకారులకు ట్రోఫీలను అందించడం జరిగింది. కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ కార్యదర్శి బాబు, టోర్నమెంట్ అబ్జర్వర్ చంద్రకుమార్, టెక్నికల్ కమిటి శ్రీమన్నారణ, మదన్ మోహన్ ప్రభాకర్, కోచ్‌లు విజి.ప్రేమ్‌నాథ్, ప్రతాప్, కార్తీక్ రోల్‌బాల్ సెక్రటరీ అనిల్‌కుమార్ రెడ్డి, పిడిలు శ్రీధర్, పూర్ణచంద్ర, సురేష్, విజయ్ కుమార్, గణేష్, పివి.రమణ పాల్గొన్నారు.

జిమ్నాస్టిక్‌కి సదుపాయాలు కల్పించాలని మంత్రికి వినతి

తిరుపతి సిటీ: జిమ్నాస్టిక్‌కి కోచ్‌ను నియమించి, ప్రాథమిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి ఆర్కే రోజాకు ఆ అసోసియేషన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. స్థానిక శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఆదివారం మంత్రిని కలిసిన అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ చిత్తూరు, తిరుపతి జిల్లా జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్ శివజ్యోతి నగర్‌లోని జోష్ ప్రాపర్టీస్‌లో ఆదివారం నిర్వహించమన్నారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. గతంలో జిమ్నాస్టిక్ క్రీడాకారులు రాష్ట్రంలోనే కాక జాతీయ స్థాయిలో వివిధ పథకాలను సాధించారని గుర్తు చేశారు. తిరిగి ఆ స్థాయిలో పథకాలు సాధించేందుకు ప్రణాళికని రూపొందించామని అన్నారు. అదేవిధంగా కోచ్‌ని నియమించడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ఇందుకు సంబంధించిన వినతిపత్రాన్ని మంత్రి రోజాకి అందజేశామన్నారు. ఆమె దీనిపై సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ పాట్రన్ ఎలమంచిలి ప్రవీణ్, అధ్యక్షులు వైఎస్ బాబు, ప్రధాన కార్యదర్శి ఎస్‌వి శివప్రసాద్, కోశాధికారి జయశేఖర్, ఈశ్వర ప్రకాష్, శ్రీరాములు, వీజీ అరుణ్, ఆహ్వానితులు ఒలింపికా అసోసియేషన్ సెక్రటరీ శ్రీధర్, సీఈఓ మురళి తదితరులు పాల్గొన్నారు.

1వ తేదీన జీతాలు చెల్లించాలి

ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి- వెంకటగిరి: ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెలా 1వ తేదిన జీతాలు చెల్లించాలని ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఉపాధ్యాయులతో, కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల పట్ల ప్రభుత్వం కక్షసాధింపు దోరణి సరికాదన్నారు. ఒకప్పుడు 1వ తేదిన ప్రతినెలా జీతాలు తీసుకునే ఉద్యోగులు నేడు నెలలో ఎప్పుడు జీతాలు ఇస్తారో తెలియని దుస్థితిలో ఉన్నారన్నారు. కనీసం ఉద్యోగులు, ఉపాధ్యాయులు తాము దాచి పెట్టుకున్న పిఎఫ్, ఎపిజిఎల్ఐ డబ్బులు వాడుకొని కనీసం లోన్లు క్లోజర్లు చెల్లించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్రంలో భారీగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఇతర కార్యాలయాల్లో ఖాళీ పోస్టులు ఉన్నా భర్తీ చేయడం లేదన్నారు. రాష్ట్రంలో 60వేల కాంట్రాక్టు, 1,75,000 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారన్నారు. ఈ ఉద్యోగులను రెగ్యూలర్ చేస్తామని చెప్పి నేటికి రెగ్యూలర్ చేయలేదని విమర్శించారు. కెజిబివి, సోషల్ వేల్ఫేర్, ట్రైబల్ వేల్ఫేర్ రెసిడెన్సియా స్కూల్ పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 400 జీతంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులను రెగ్యూలర్ చేయాలన్నారు. తనకు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపిస్తే ఈ అన్నీ సమస్యలపై ఆయా సంఘాలతో కలిసి వారి సమస్యల కోసం పోరాటాల్లో పాల్గొంటామన్నారు. సమావేశంలో సిఐటియు తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, యుటిఎఫ్ రాష్ట్రకౌన్సిలర్ ఎం.కుమారస్వామి, సీనియర్ నాయకులు ఉదయ్‌కుమార్, సిఐటియు వెంకటగిరి మండల అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ ఉదయ్ భాస్కర్, మంజుల, నాయకులు ఆదినారాయణ, సోమశేఖర్, గంగారావు, ఎస్.జయచంద్రా, పి.సుబ్రమణ్యం, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మీగడ వెంకటేశ్వరరెడ్డి

సిఐటియు జాతీయ కౌన్సిల్‌కు కందారపు మురళి, వాణిశ్రీ

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: సిఐటియు జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో జరిగిన ఎన్నికలలో తిరుపతి జిల్లా నుంచి కందారపు మురళి, ఎస్.వాణిశ్రీలు ఎన్నికయ్యారు. కందారపు మురళి తిరుపతి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి గాను, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాను పనిచేస్తున్నారు. అలాగే వాణిశ్రీ ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తిరుపతి జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగాను కొనసాగుతున్నారు. ఈ నెల 18 నుంచి 22 వరకు ఐదు రోజులు పాటు బెంగళూరులో జరిగిన సిఐటియు 17వ జాతీయ మహాసభలలో ఈ ఎన్నిక జరిగినట్టు కందారపు మురళి ఓ ప్రకటనలో తెలిపారు.

టిటిడి అటవీ కార్మికులపై చర్చ

సిఐటియు జాతీయ మహాసభలలో టిటిడి అటవీ కార్మికుల సమస్యపై చర్చ జరిగింది. తిరుపతిలో 800 రోజులకు పైగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న టిటిడి అటవీ కార్మికుల సమస్య ప్రధానంగా చర్చకి వచ్చింది. టీటీడీ యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం అటవీ కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న తీరును మహాసభ తీవ్రంగా తప్పు పట్టింది. కొందరిని పర్మినెంట్ చేసి మరికొందరిని నిర్లక్ష్యం చేయటం పట్ల మహాసభ తీవ్రంగా స్పందించింది. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా సంబంధిత అధికారులు వ్యవహరించారని మహాసభ భావించింది. టీటీడీ అటవీకార్మికుల సమస్యపై సిఐటియు ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి సిహెచ్. నర్సింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావులు చర్చలలో ప్రస్తావించారు. తక్షణం ఈ సమస్యని పరిష్కరించాలని సిఐటియు జాతీయ మహాసభ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని, టిటిడి ఈఓ ధర్మారెడ్డిని కోరింది.

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: హెల్పింగ్ హాండ్స్ రెండోశాఖ ఆధ్వర్యంలో ఆదివారం దివ్యాంగులకు 133వ నెల నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు మునీర్ బాషా మాట్లాడుతూ శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో 130 నెలలుగా క్రమం తప్పకుండా కులమతాలకతీతంగా నిరుపేద దివ్యాంగుల కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. ఇంకా ఎక్కువమందికి సాయం చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటామన్నారు. గరికపాటి రమేష్ బాబు, కంట ఉదయ్ కుమార్, మల్లేశ్వరి, కొల్లూరు హరి నాయుడు, బాబా ఫరీద్, పవన్, హెల్పింగ్ హాండ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి ఏఐఎస్టీఏ టెన్నిస్ పోటీలు

25 నుంచి మెయిన్ డ్రా

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి : ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో ఈనెల 23వ తేదీ నుంచి ఆలిండియా నేషనల్ సీనియర్ టెన్నిస్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభం కానున్నాయి. పట్టణంలోని దక్షిణ కైలాస్ నగర్‌లో ఉన్న విక్రమ్ టెన్నిస్ అకాడమీ క్రీడాప్రాంగణం ఈపోటీలకు వేదిక కానుంది. ఈనెల 23 నుంచి 25వ తేదీ వరకు అన్ సీడెడ్ టెన్నిస్ ప్లేయర్ల మధ్య పోటీలు నిర్వహించనుండగా, 25వ తేదీ నుండి సీడెడ్ ప్లేయర్ల మధ్య మెయిన్ డ్రా ఉంటుందనీ, 29న పోటీలు ముగుస్తాయని విక్రమ్ టెన్నిస్ అకాడమీ వ్యవస్థాపకుడు డాక్టర్ చంద్రశేఖర్ ఆదివారం తెలిపారు. శ్రీకాళహస్తిలో మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న ఆలిండియా నేషనల్ సీనియర్ టెన్నిస్ టోర్నమెంట్ మెయిన్ డ్రా పోటీలను స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ప్రారంభిస్తారని, విజేతకు రూ.4 లక్షల ప్రైజ్ మనీ అందజేస్తామని చంద్రశేఖర్ తెలిపారు. పట్టణ ప్రజలు, క్రీడాభిమానులు టెన్నిస్ పోటీలను తిలకించేందుకు విచ్చేసి, జయప్రదం చేయాలని కోరారు.

జర్నలిస్టులు సమాజాభివృద్ధిలో కీలకం

జర్నలిస్టులు ఆరోగ్య భద్రతను పాటించాలి: ఎంపీ, ఎమ్మెల్యే, మేయర్

ప్రజాశక్తి- తిరుపతి (మంగళం): జర్నలిస్టులు ఆరోగ్యకరమైన వార్తలను అందిస్తూ సమాజ హితాన్ని కోరే వారిగా ఉండాలని తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి సూచించారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ కమిటీ అభ్యర్ధన మేరకు శ్రీసాయి హర్షిత చార్టిబుల్ ట్రస్ట్, హర్షిత హాస్పిటల్ అధినేతలు మధుమేహ వైద్య నిపుణురాలు కష్ణప్రశాంతి, సీనియర్ కన్సల్టెంట్, లాప్రోస్కోపిక్, జనరల్ సర్జన్ డాక్టర్ హరినాథరెడ్డి ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఎంపి గురుమూర్తి, ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ముందు ఆకలితో, యుద్ధాలతో, కరువు కాటకాలతో ఎక్కువ సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోవడం జరిగిందని, నేడు ఊబకాయంతో రోగాలను కొనితెచ్చుకునే పరిస్థితులను తెచ్చుకున్నామన్నారు. మధుమేహ వ్యాధి ద్వారా లక్షల మరణాలు గతంలో సంభవించాయని దీన్నిబట్టి మధుమేహం అనే వ్యాధి ఎంత ప్రమాదకరమో గుర్తించాలన్నారు. ఆరోగ్యకరంగా ఉండాలంటే మనిషి జీవనశైలిలో మార్పులు అనివార్యం అన్నారు. కరోనా సమయంలో ధైర్యంగా ఉన్న వారే ప్రాణాలు నిలబెట్టుకున్నారని, మూర్ఖత్వానికి పోయి వైద్యుల సలహాలను పెడచెవిన పెడితే భారీమూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. డాక్టర్ కష్ణప్రశాంతి సమాజాభివద్ధి కోసం పాటుపడే వ్యక్తని, జర్నలిస్టుల ఆరోగ్య సంక్షేమం కోసం మెడికల్‌క్యాంపు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. డాక్టర్ కష్ణప్రశాంతి మాట్లాడుతూ నేడు చాలామంది ప్రభుత్వ ఉద్యోగులుగా ఉండి కూడా ఆధునిక వైద్యంపై అవగాహన లేకుండా ఉన్నారని ఇటీవల కొన్ని కేసులను బట్టి స్పష్టమైందన్నారు. ఆరోగ్యకరమైన సమాజం కోసం జర్నలిస్టులుగా అందుబాటులో ఉన్న వైద్యంపై ప్రజలకు తెలియజేయాలని కోరారు. సమాజ హితం కోసం అహర్నిశలు పాటుపడే జర్నలిస్టులు వారి ఆరోగ్యం పట్ల సరైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ నేడు ప్రజలు వారి ఆహారపు అలవాట్లలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ మెగా మెడికల్ క్యాంపులో దాదాపు 180 మంది జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలతో పాటు తినక ముందు తిన్న తర్వాత షుగర్ పరీక్షలు, బిపి, ఈసీజీ, యూరిక్ యాసిడ్, హెచ్ బిఏ 1సి (మూడు నెలల నుంచి రక్తంలో ఉన్న షుగర్ శాతంతెలిపే), పరీక్షలను కూడా నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇన్సులిన్ పెన్స్ ఎలా వాడాలన్న దానిపై అవగాహన కల్పించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు భాస్కర్ రెడ్డి, బాలచంద్ర మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్ సభ్యుల ఆరోగ్యం కోసం ప్రతి మూడు నెలలకోసారి మెగా మెడికల్ క్యాంపును నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా వైద్యురాలు కష్ణప్రశాంతికి, హరినాథ రెడ్డికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. కమిటీ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు, మెటర్నిటీ హాస్పిటల్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సునీత, హర్షిత హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మేయర్‌కు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ కృష్ణప్రశాంతి

మైనాస్వామికి అరుదైన గుర్తింపు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: చరిత్ర, సంస్కృతి రంగాలకు తాను చేస్తున్న సేవలకు గుర్తింపుగా లండన్ కేంద్రంగా పనిచేస్తున్న 'బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్' అంతర్జాతీయ సంస్థ ప్రశంసా పత్రాన్ని బెంగళూరులో అందించినట్టు చరిత్రకారుడు శాసనాల పరిశోధకుడు మైనాస్వామి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బెంగళూరు ప్రెస్‌క్లబ్లో శనివారం జరిగిన కార్యక్రమంలో బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ కర్ణాటక ఉపాధ్యక్షులు వసంత కవిత ప్రశంసాపత్రాన్ని బహూకరించారు. లేపాక్షి జాతీయ సదస్సును ప్రత్యక్షంగా పర్యవేక్షించిన తరువాత మైనాస్వామికి ఆ గుర్తింపు ఇస్తున్నట్టు ఆమె ప్రకటించారు. గత సంవత్సరం డిసెంబర్లో 'లేపాక్షి వీరభద్రాలయ వైభవం 'యునెస్కో' శాశ్వత గుర్తింపు ఆవశ్యకత' జాతీయ సదస్సు లేపాక్షిలో నిర్వహించారు. ఈ సదస్సులో పలు విశ్వవిద్యాలయాలకు చెందిన ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు, చరిత్రకారులు పాల్గొన్నారు. విజయనగర సామ్రాజ్యం, కష్ణదేవరాయల కాలంలో తెలుగు వైభవం అనే అంశంపై ముఖ్యంగా సదస్సులు నిర్వహించారు. గత 20 సంవత్సరాలుగా పలు సదస్సులు నిర్వహించారు. ఆయన 30 ఏళ్లుగా చరిత్ర సంస్కతిపై ఎన్నో పరిశోధనాత్మక వ్యాసాలు రాశారు. మైనాస్వామి రచించిన విజయనగర సామ్రాజ్యం వైభవానికి ప్రతీక 'లేపాక్షి' అనే పుస్తకాన్నికి మంచి ఆదరణ లభించింది. విజయనగర సామ్రాజ్య సాంస్కతిక వైభవంపై ఆంగ్లంలో మైనాస్వామి రాసిన పరిశోధక పుస్తకం ఢిల్లీలో త్వరలో విడుదల కానుంది.

అంబేద్కర్ విగ్రహాం ఏర్పాటు చేయడం నేరమా..?

గ్రామంలో పర్యటించిన కెవిపిఎస్, ఐద్వా, వ్యవకాసం బృందం

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలం అలపల్లి గ్రామంలోని ఎస్‌సి, ఎస్‌టిలను ఊరిలోకి రాకుండా రహదారిపై ముళ్లకంప అడ్డుగా వేసిన పెత్తందారులపై చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అనూరి ఈశ్వర్, ఐద్వా జిల్లా కన్వీనర్ భువనేశ్వరి నాయకులతో కలిసి అలపల్లి గ్రామానికి చేరుకుని జరిగిన ఘటన గురించి గ్రామంలోని దళితులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వ్యవకాసం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ మండలం అలపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పెట్టినందుకు ఎస్సీ, ఎస్టీలను ఊరిలోకి రానీయకుండా సిమెంట్ రోడ్డు పైన వెళ్లడానికి దారి లేకుండా ముళ్ల కంపలు రాళ్లు వేసిన ఆధిపత్య అగ్రకుల దురహంకారులపై చర్యలు తీసుకోవాలన్నారు. దళితులకు స్వేచ్ఛా జీవితాన్ని అందించిన అంబేద్కర్ విగ్రహం గ్రామంలో ఏర్పాటు చేసుకోవడం నేరమా అని ప్రశ్నించారు. అగ్రకులాల పెత్తందారులు దళితులపై నిత్యం దాడులు చేస్తున్నా, వివక్ష చూపుతున్నా రక్షణ కల్పించాల్సిన పోలీసులు పెత్తందారులకు కొమ్ముకాస్తుండటం దారుణమన్నారు. రాజ్యాంగం దళితులకు కల్పించిన హక్కులను కూడా వినియోగించుకునే పరిస్థితి మండలంలోని ఎస్సీఎస్టీలకు ఉండటం శోచనీయమన్నారు. దారి లేకుండా చేసిన వారిపై వెంటనే పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామంలో మళ్లీ ఇలాంటి సంఘటన తలెత్తితే దళిత సంఘాలు ప్రజాసంఘాలు ఉద్యమాల్ని తీవ్రతరం చేస్తామని తెలియజేశారు. వారి వెంట నాయకులు గిరి, వినోద్ ఉన్నారు.

ఆలపల్లి గ్రామాన్ని సందర్శించిన కెవిపిఎస్, ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం బృందం

కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలను పరిష్కరించండి

ప్రజాశక్తి- క్యాంపస్: ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉపముఖ్యమంత్రి కె.నారాయణ స్వామికి తమ ముఖ్య సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. తిరుపతి జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో డిప్యూటి సిఎంను కలిసి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆసంఘం నాయకులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా కొనసాగుతున్న 12నెలల కాలవ్యవధిని ఈ విద్యా సంవత్సరం కూడా కొనసాగిస్తూ చివరి రెండు నెలలు ఫిబ్రవరి, మార్చి నెలలకు సేవల కొనసాగింపు ఉత్తర్వులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పది రోజుల విరామంతో కూడిన 12 నెలల కొనసాగింపు జీవోలో ఒక్కరోజు విరామంతో కూడిన మార్పుతో జీవోను విడుదల చేయలని, రెగ్యులర్ అధ్యాపకులకు వర్తించే సెలవులు కాంట్రాక్ట్ అధ్యాపకులకు కూడా వర్తింపజేయాలని కోరారు. ముఖ్యమంత్రి మేనిఫెస్టోలో తెలియజేసిన విధంగా ప్రస్తుతం పని చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు అందరినీ రెగ్యులర్ చేయాలని కోరడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జే.శ్రీనివాసులు రెడ్డి, ఉపాధ్యక్షులు సుగుణ, సుధాకర్, కార్యదర్శులు తంబయ్య, ఉష, హిమబిందు, గంగిరెడ్డి, జిల్లా అధ్యక్షులు జి సాయికిరణ్ పాల్గొన్నారు.

వైద్య శిబిరం విజయవంతం

శిబిరాన్ని వినియోగించుకున్న 300 మంది

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : పట్టణంలోని వీయంపల్లిలో ఆదివారం శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్, ఎంజీఎం హాస్పిటల్స్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. సుమారు 300మంది శిబిరంలో పాల్గొని వైద్యసేవలు పొందారు. ఎంజీఎం వైద్యులు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆరోగ్య సూత్రాలు, సలహాలు, సూచనలు అందజేశారు. ఎంజీఎం సంస్థల డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్ సహకారంతో శ్రీకాళహస్తి, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు ఉచిత వైద్యమందించే అవకాశం దక్కడం ఆనందంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో సైతం ప్రెస్‌క్లబ్ కోరిక మేరకు ఎన్ని వైద్యశిబిరాలు చేపట్టేదానికైనా తాము సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. పేదలకు సైతం అందుబాటులో కార్పొరేట్ వైద్యం అందించాలన్నదే తమ అంతిమ లక్ష్యమన్నారు. శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్ పాత్రికేయుల సంక్షేమానికే కాకుండా ప్రజాక్షేమం కోసం కూడా పాటుపడుతుందని సీనియర్ పాత్రికేయులు రహమతుల్లా, వలిపి శ్రీరాములు, వీసీ వెంకటయ్య, వి.రవి, శీను అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలతో ముందుకెళ్తామని స్పష్టం చేశారు. ఒకటో వార్డు వైసీపీ ఇంచార్జి పసల సురేష్, ట్రస్ట్ బోర్డు సభ్యురాలు పసల సుమతి, పసల రమణయ్య, రామచంద్రయ్య, కమలాకర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కామేష్, ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, పీఆర్వో మెహర్, ఎంజీఎం వైద్యులు వివేక్ చైతన్య, తేజస్విని, శివకిషోర్, ఉమామహేశ్వర్ రావు, మధు, చైతన్య, పాత్రికేయులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై స్పందించండి

మున్సిపల్ కమిషనర్‌కు సిఐటియు వినతి

ప్రజాశక్తి- వెంకటగిరి: కార్మికుల సమస్యలపై సానుకూలతో స్పందించాలని నూతన మున్సిపల్ కమీషనర్ బాధ్యతలు తీసుకున్న వెంకటరామయ్యను సిఐటియు నాయకులు, మున్సిపల్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కోరారు. నూతనంగా మున్సిపల్ కమీషనర్ బాధ్యతలు తీసుకోవడం కార్మికులతో కలిసి సిఐటియు మండలాధ్యక్షులు సిహెచ్.ఉదయ్ భాస్కర్ పూలమాలవేసి అభినందించారు. అనంతరం కార్మికులతో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఇవ్వాల్సిన బూట్లు, నూనే, సబ్బులు, సేఫ్టీ కిట్స్ ఇవ్వాలన్నారు. ఈయన వెంట ఎపి మున్సిపల్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రాజగోపాల్, వెంకటయ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి-గూడూరు రూరల్: గూడూరులోని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కీ.శే.రవికుమారి జ్ఞాపకార్థం పెద్దిశెట్టి స్వప్న దాతృత్వంలో ఓం సాయిరాం చారిటీస్‌లోని వద్ధులకు లాయర్ పొళ్లకాయల ప్రతాప్‌కుమార్ చేతుల మీదుగా ఆదివారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జె.వి.వి. అధ్యక్షులు వేగూరు రాజేంద్ర ప్రసాద్, రామమోహన్, జగదీష్, సాయికిరణ్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

ప్రజాశక్తి గూడూరు రూరల్: క్రీడలతో మానసికోల్లాసం సాధ్యపడుతుందని కొమ్మనేటూరు ఎంపీటీసీ గడ్డం సహదేవ్ అన్నారు. గూడూరు మండలం కొమ్మనేటూరు గ్రామంలో ఈనెల ఏడవ తేదీ నుంచి కొమ్మనేటూరు యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో మొత్తం 21 జట్లు తలపడ్డాయి. సెమీఫైనల్స్ లో కొమ్మనేటూరు, ఊటుకూరు జట్లు విజయం సాధించి ఫైనల్స్ కు చేరుకున్నాయి. ఈ పోటీల్లో కొమ్మనేటూరు జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 92 పరుగులు పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన కొమ్మనేటూరు జట్టు కేవలం 52 పరుగులు మాత్రమే చేసి రన్నర్స్ స్థానంలో నిలిచింది. దీంతో ఊటుకూరు జట్టు విన్నర్స్ స్థానాన్ని కైవసం చేసుకుంది. విజేతలకు బహుమతి పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ప్రథమ నగదు బహుమతిని కొమ్మనేటూరు ఎంపీటీసీ సహదేవ్, ద్వితీయ నగదు బహుమతిని వైకాపా నాయకుడు శంకర్‌రెడ్డి విజేతలకు అందించారు. కార్యక్రమంలో నాయకులు, కొమ్మనేటూరు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన కానిస్టేబుల్ పరీక్షలు

ప్రజాశక్తి-గూడూరు: రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పోలీస్ కానిస్టేబుల్ పోటీ పరీక్షలలో భాగంగా గూడూరు పట్టణంలో ఏడు కేంద్రాలలో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. డివిజన్ వ్యాప్తంగా 4,542 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా.. 275 మంది గైర్హాజరయ్యారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆదిశంకర ఇంజినీరింగ్ కాలేజ్ పరీక్షా కేంద్రాన్ని తిరుపతి అడిషనల్ ఎస్పీ రాజేందర్ పరిశీలించారు. గూడూరు డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి, సీఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

నిర్ణీత ధరలకే మద్యం విక్రయించాలి

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: ప్రభుత్వ మద్యం దుకాణాల్లో నిర్ణీత ధరలకే మద్యం అమ్మకాలు జరపాలని లేకుంటే కేసులు బనాయిస్తామని చిత్తూరు మద్యం డిపో సబ్ ఇన్‌స్పెక్టర్ గుంటూరు రామకష్ణ శాస్త్రి సిబ్బందిని హెచ్చరించారు. ఆయన పీలేరు పరిధిలోని వివిధ ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని దుకాణాలను తనిఖీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మద్యం ధరలపై పరభాష తెలిసిన వ్యక్తుల ద్వారా మద్యం దుకాణాల్లో డెకాయ్ ఆపరేషన్ నిర్వహించామన్నారు. సిబ్బంది అవకతవకలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీల్లో కానిస్టేబుళ్లు లోకనాథం, కవిత, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశకి-పుత్తూరు టౌన్ : పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో విశ్రాంత సభ్యుల సంఘం వెన్నంటే నిలుస్తుందని విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బసవరాజు భాస్కర్‌రాజు అన్నారు. ఆదివారం జరిగిన సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. గౌరవ అధ్యక్షులు గుణశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పూర్తి స్థాయి భవన నిర్మాణానికి మరింతగా నిధులు అందజేయాలన్నారు. ప్రముఖ ఆడిటర్ రామకష్ణ ఆదాయపు పన్ను గురించి వివరించారు. ఈకేవైసీపై జిల్లా బాధ్యులు యుగంధర్‌రాజు తెలిపారు. విద్వాన్ గోవిందయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు కేఎస్ ప్రసాద్ వెటర్నరీ ఉద్యోగి భవన నిర్మాణానికి రూ.50 వేలు, ఏవో చెంగల్రాజు రూ.5 వేలు అందించారు. స్వయం కషి జనహితా స్వచ్ఛంధ సేవా సమితి రాచపాళెం వారి సౌజన్యంతో నిర్వాహకులు చెంగలరాజు, ప్రభాకర్‌రాజు, విజయకుమార్ సహకారంతో పెన్షనర్లకు జీవన ప్రమాణ పత్రాలను అందించారు. విశ్రాంత మండల విద్యాధికారి యుగంధర్‌రాజు భోజన వితరణ చేశారు. కార్యక్రమానికి జిల్లా బాధ్యులు రవిశంకర్, కపవరమ్మ, కుప్పయ్య, రామలింగం, నారాయణ రెడ్డి, మురళీ, రామచంద్రరాజు, మేకల సుబ్రమణ్యం, నారాయణరెడ్డి, రామచంద్రరాజు, శంకరయ్య, వెంకటకష్ణ, మదన, సాయినాథ్‌రావు, రవికుమార్, రామమూర్తి, చంద్రశేఖర్‌వర్మ, వేలు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రతో వైసీపీ గుండెల్లో దడ

ప్రజాశక్తి- దొరవారిసత్రం: పోలిరెడ్డిపాలెం గ్రామంలో ఆదివారం టీడీపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇన్‌ఛార్జి సుబ్రహ్మణ్యం, తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం కార్యదర్శి సతీష్‌రెడ్డి, దొరవారిసత్రం మండల అధ్యక్షులు శ్రీనివాసులునాయుడు ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మాజీ మంత్రి నారా లోకేష్ ఈనెల 27వ తేదీన కుప్పం నియోజకవర్గం నుంచి పాదయాత్రను నిర్వహిస్తున్నారని.. వైసీపీ ప్రభుత్వానికి అప్పుడే గుండెల్లో దడ పుట్టిందని.. పాదయాత్రను ఆపేందుకు వైసీపీ ప్రభుత్వం కుట్ర పన్నుతోందన్నారు. ఆయనకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువ నాయకులు పనిచేస్తామని పాదయాత్ర విజయవంతం చేసేందుకు ప్రతిఒక్కరూ కషి చేస్తామన్నారు. వైసీపీ పాలనలో అరాచకాలు.. రౌడీయిజం తప్ప అభివృద్ధి లేదని, పంచాయతీలోనూ అభివద్ధి లేదని తెలిపారు. కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ మహిళా సలహా కార్యదర్శి జయలక్ష్మి, తిరుపతి పార్లమెంట్ మహిళా ఉపాధ్యక్షురాలు సుజాతమ్మ, నియోజకవర్గం మహిళా కార్యవర్గ సభ్యురాలు ప్రమీల రాణి, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు షబీర్, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు జకరయ్య, బీసీసెల్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ ఉదయ్‌కుమార్, మాజీ సర్పంచ్ కష్ణమూర్తి, నాయకులు ప్రసాద్ నాయుడు గోపాల్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, బట్ట శ్రీనివాసులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రహదారి భద్రతతోనే ప్రమాదాల నివారణ

ప్రజాశక్తి-ఓజిలి: జాతీయ రహదారి భద్రత వారోత్సవాలలో భాగంగా ఆదివారం ఓజిలి జాతీయ రహదారి రాజుపాళెం గ్రామంలో ఆటో డ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట మోటారు వాహనాల తనిఖీ అధికారి బి. అనిల్ కుమార్ , నాయుడుపేట రూరల్ సీఐ వైవీ.సోమయ్య మాట్లాడుతూ ప్రతిఒక్కరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఆటోలకు సంబంధించి డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ , ఆర్‌సీ ధ్రువీకరణ పత్రాలు తమ వద్దని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లొద్దన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా ఉండాలని తెలిపారు. నూటికి 70 శాతం ప్రమాదాలు కేవలం మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయన్నారు. వాహనం నడిపే సమయంలో బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. జాతీయ రహదారిలో ప్రమాదాలు చోటుచేసుకునే నాలుగు ప్రదేశాలను పరిశీలించారు. జాతీయ రహదారి అధికారులతో చర్చించి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు చేపడతామని తెలియజేశారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మధుసూదన్ , పీసీలు శ్రీను, షేక్. రషీద్ తదితరులు పాల్గొన్నారు.

బ్రెయిన్ ట్యూమర్ బాలుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: బ్రెయిన్ ట్యూమర్తో చెన్నై అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మెకానిక్ సునీల్ మూడేళ్ల కుమారుడి వైద్య ఖర్చుల కోసం తిరుపతి టూ వీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆవుల మునిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రూ.1.50 లక్షల ఆర్థిక సాయం చేసి ఆదుకున్నారు. తన కుమారుడి వైద్యం కోసం ఇప్పటికే సుమారు రూ.20 లక్షలు ఖర్చు చేశారు. తన బిడ్డను కాపాడుకునే తాపత్రయంతో అవస్థలు పడుతున్న మెకానిక్ సునీల్ కు తాము ఉన్నామంటూ అసోసియేషన్ ఆధ్వర్యంలో మానవతా దక్పథంతో స్పందించారు. టూవీలర్స్ రాష్ట్ర అసోసియేషన్ రూ.20వేలు, నవ్యాంధ్ర అసోసియేషన్ రూ.10వేలు ఇవ్వగా మెకానిక్‌లు అందరూ తమ కష్టార్జితంలో కొంద అందించి మొత్తం రూ.1.50 లక్షలు అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఆర్థిక సాయం అందించిన వారిలో అసోసియేషన్ అధ్యక్షుడు ఆవుల మునిరెడ్డి, మల్లీశ్వర్, నరేంద్ర, సురేష్, మణికంఠ, జలంధర్, మొబ్బుల్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో ఎన్సీఆర్సీ రాష్ట్ర ఛైర్మన్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఛైర్మన్ అవినాష్ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ఛైర్మన్ వై కోటేశ్వరబాబు ఆలయంలో ప్రత్యేక దర్శన ఏర్పాట్లను కల్పించారు. అనంతరం ఆలయంలో రాహు కేతు పూజలు నిర్వహించుకుని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం దక్షిణామూర్తి సన్నిది వద్ద ఆలయ వేద పండితులు ఆశీర్వచనం అందించగా స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలను చిత్రపటాలను ఆలయ అధికారులు అందించారు. కార్యక్రమంలో నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఆంధ్ర ప్రదేశ్ ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి, నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ స్టేట్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ వేణుగోపాల్ రెడ్డి, నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఏపీ స్టేట్ ఫుడ్ హెల్త్ అబ్జర్వర్ హరీష్ రెడ్డి, నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ స్టేట్ అబ్జర్వర్ వెంకటేష్, బిజెపి పట్టణ యువ నేత భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీయూలో ప్రమాదకరంగా రోడ్డు

ప్రజాశక్తి-క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నుంచి వేదిక్ యూనివర్సిటీకి వెళ్లే దారిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు ధ్వంసమైంది. ఇది ఏ నిమిషమైనా కుంగిపోయే అవకాశం ఉంది. స్థానిక ప్రకాశం నగర్ వైపు నిత్యం వేలాదిమంది స్విమ్స్ హాస్పిటల్స్ ఉద్యోగులు, వర్సిటీ రోగులు, భారతీయ విద్యా భవన్ స్కూల్ కి వెళ్లే విద్యార్థులు, తల్లిదండ్రులు శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయానికి రావాల్సిన ఉద్యోగులు నిత్యం ఈ దారిన వెళ్తుంటారు. ఇది కుంగితే భారీ నష్టం జరిగే అవకాశం ఉంది. విశ్వవిద్యాలయ అధికారులు త్వరితగిన సకాలంలో చర్యలు చేపట్టి మరమ్మతులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వర్సిటీ ఉన్నతాధికారులు ప్రమాదాన్ని గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని ఉద్యోగులు, విద్యార్థులు కోరుతున్నారు.

ఓజిలిలో పందుల బెడద

ప్రజాశక్తి- ఓజిలి : మండల కేంద్రంలో గుంపులు గుంపులుగా పందులు స్వైర విహారం చేస్తున్నాయని అధికారులకు, ప్రజాప్రతినిధుల దష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నివాసాల మధ్య విచ్చలవిడిగా సంచరించడంతో గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు. ఒక్కొక్క వీధికి పది చొప్పున పందులు సంచరిస్తున్నాయి. ఇటీవల గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న సూళ్ళూరుపేట నియోజకవర్గం శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య దష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. పందులపెంపకం దారులు గ్రామ వీధుల్లో నివాసాలు మధ్య వదిలి ప్రజలను ముప్పు తిప్పలకు గురి చేస్తున్నారని వాపోతున్నారు. వీటితో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. నివాస ప్రాంతాల్లో పందుల సంచారాన్ని నియంత్రించాలని స్థానిక అధికారులకు, పాలకులకు విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ చర్యలు తీసుకోకపోవడంపై పలు విమర్శలకు తావు తీస్తుంది.పందుల పెంపకందారులకు నోటీసులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

దబ్బర రాజేష్‌కు డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఆంగ్ల విభాగం పరిశోధక విద్యార్థి దబ్బర రాజేష్ కు డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేసినట్లు కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎం.దామ్లానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆచార్య పి.కుసుమ హరినాథ్ పర్యవేక్షణలో 'సోషియో హిస్టారికల్ పర్స్పెక్టివ్స్ ఇన్ ద నావెల్స్ ఆఫ్ కునాల్ బసు' అనే అంశం పైన పరిశోధన గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినందుకు డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆచార్యులు, పరిశోధకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

సాహిత్య విభాగంలో కిరణ్ శంకర్ భట్‌కు...

రాష్ట్రీయ సంస్కత విశ్వవిద్యాలయం సాహిత్య విభాగం పరిశోధన విద్యార్థి కిరణ్ శంకర్ భట్ కి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ విభాగం ఒక ప్రకటనలో తెలిపింది. సాహిత్య విభాగం ఆచార్యులు చక్రవర్తి రంగనాథవర్యుల మార్గదర్శకంలో "ఆచార్యులు హెచ్. వి. నాగరాజవర్యులచే రచింపబడిన శతక కావ్యాల సాహిత్యక దష్టిలో విమర్శనాత్మక అధ్యయనం' అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించినట్లు వెల్లడించారు. ఇందుకు గాను ఇతనికి డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేసినట్లు తెలిపారు. ఆయన పలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లలో అనేక పరిశోధన పత్రాలను ప్రచురించినట్లు వివరించారు.

ఆర్థికశాస్త్రంలో మహేష్‌బాబుకు డాక్టరేట్

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఆర్థిక శాస్త్రం విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి తంబేరి మహేష్ బాబుకు డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి మూడే దామ్లానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్థికశాస్త్రంలోని పరిశోధన సంచాలకులు ఆచార్య ఎం చిన్నస్వామినాయుడు మార్గదర్శకత్వంలో ' ఇన్కమ్, సేవింగ్ అండ్ ఇన్వెస్ట్మెంట్ ఆఫ్ హౌస్ హోల్డ్ సెక్టార్ : ఏ కే స్టడీ ఇన్ చిత్తూర్ డిస్ట్రిక్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ' అనే అంశంపై పరిశోధనా గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినందుకు డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేసినట్లు వెల్లడించారు. మహేష్ పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధనా జర్నల్స్ లలో అనేక పరిశోధన పత్రాలను ప్రచురించారు. అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సులో పాల్గొని అనేక పత్ర సమర్పణలు చేశారు. మహేష్ బాబుకు డాక్టరేట్ అవార్డు రావడంపై పలువురు ఆచార్యులు, పరిశోధకులు, బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

పేదలకు కంటి వైద్యసేవలు



ప్రజాశక్తి-కేవీబీపురం: కేవీబీపురం ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆదివారం పద్మావతి మహిళా అభ్యుదయ సంఘం తిరుపతి బోర్డు చైర్ పర్సన్ సరస్వతి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 100 మందికి పైగాయ హాజరై వైద్య సేవలు పొందారు. 50 మందికి ఉచితంగా అద్దాలు అందించారు. 25 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో పద్మావతి మహిళా అభ్యుదయ సంఘం మేనేజింగ్ డైరెక్టర్ వెంకట మురుగేష్, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

ఆషా సంస్థ సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి -రేణిగుంట: గుత్తివారిపల్లి పంచాయతీలో ఆషా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని గుత్తివారిపల్లి సర్పంచ్ మంజుల అన్నారు. రేణిగుంట మండలం గుత్తివారి పల్లి పంచాయతీ లోని ఆర్‌పీ అగ్రహారంలో ఆదివారం ఆషా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మంజుల, సంస్థ ముఖ్య సలహాదారులు అమ్ములు రాజు, అనిల్, ఆశ వర్కర్ భారతి తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు చర్యలు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పుత్తూరు మండలం సిరుగురాజుపాళెం పంచాయతీలో రెండు ట్రాన్స్‌ఫార్మర్లు పూర్తిగా కాలిపోవడంతోపాటు పూర్తిగా పనిచేయకపోవడంతో విషయాన్ని సర్పంచ్ మురళీ మోహన్‌యాదవ్ మంత్రి ఆర్.కె.రోజా దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి వెంటనే సంబంధిత ట్రాన్స్‌కో అధికారులకు సూచించారు. వెంటనే ఏఈ రవి స్పందించి ఆదివారం గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించారు. సర్పంచ్‌తోపాటు గ్రామస్థులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరిత, జేఎల్ఎం గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

6న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణాలకు లబ్ధిదారులకు రూ.5 లక్షలు ప్రభుత్వం ఉచితంగా ఇచ్చేంతవరకు పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మురళీ పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం 3వ వార్డులో గరుడాద్రి నగర్, ప్రగతినగర్, నారాయణపురం, తెల్లగుంట కాలనీలలో సీపీఐ బందం తిరిగి లబ్ధిదారులను గుర్తించి సంతకాల స్వీకరణ చేపట్టారు. ఈనెల 30 వరకు అన్ని మండల కార్యాలయాల్లో అర్జీలు ఇవ్వాలని తెలిపారు. ఫిబ్రవరి 6వ తేదీన జగనన్న ఇళ్ల లబ్ధిదారులతో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేయాలన్నారు. టిడ్కో ఇళ్లు, జగనన్న కాలనీ లబ్ధిదారుల సమస్యలపై విజయవాడలో ఫిబ్రవరి 22న రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, కత్తి రవి, బండి చలపతి, ఉదయ్, రామకష్ణ, మూడో డివిజన్ కన్వీనర్ ఆర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కాలువల నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-వడమాలపేట: వడమాలపేట మండలం వడమాల గ్రామంలో రూ.15 లక్షలతో డ్రైనేజీ పనులకు ఆదివారం రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్.కె.రోజా భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డ్రైనేజీ నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని.. త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయలక్ష్మి, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

గంధపు మహోత్సవంలో పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ : గేట్ పుత్తూరులోని మేదర వీధిలోని ఖాదర్‌వలీ దర్గాలో గత మూడు రోజులుగా ఖాదర్ వలీ, గంధపు ఉత్సవం వైభవంగా జరిగింది. ఆదివారం ముగింపు సందర్భంగా సుమారు 3 వేల మంది పేదవాళ్లకు ముస్లిం యూత్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. యూత్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా సుమారు 30 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఖాదర్ వలీ దర్గా ఉత్సవానికి సహకరించిన మత పెద్దలు ఎస్ జె. ఖలీల్, ఎస్ ఏ ఇలియాస్, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వీఎం మాహీన్, గులాబ్ ఖాన్, నాజర్, యూనుస్ మస్తాన్, హుస్సేన్, బాబు, మస్తాన్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

బ్రాహ్మణతాంగల్‌లో పాము హల్‌చల్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నారాయణవనం మండలంలోని బ్రాహ్మణతాంగల్ దళితవాడలోని ఓ ఇంట్లోకి పాము వెళ్లి హల్‌చల్ చేయడంతో భయాందోళనకు గురయ్యారు. స్నేక్ శ్రీకాంత్‌కు సమాచారం అందడంతో గ్రామానికి చేరుకొని పామును పట్టుకుని అటవీ ప్రాంతంలో వదిలిపెట్టారు.

కదిరి అదనపు జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
I.A.NO.493/2019 in O.S.NO:610/2019.
Between:
టి.యస్.నజీర్ @ తలుపుల నజీర్ ...వాది
మరియు
యం.రౌనత్ బేగమ్ మరియు యిరువురు ... ప్రతివాది
To
యం.హుసనారా బేగమ్ W/o అల్లాబకష్, D/o Late ముదివేడు అయూబ్ బాష, కుర్లకుంట వీధి, తిరుపతి, తిరుపతి జిల్లా అయిన నీవు పై అర్జీ నందు (Petition) 3వ ప్రతివాది (Respondents) గా ఉన్నావు. పైన తెలిపిన కోర్టు నందు 10-03-2023, 10-30 గంటలకు వాయిదా ఉన్నది. కావున మీరు యిరువురు, సదరు తేదిన ఉదయం 10:30 గంటలకు, పై కోర్టు వారి యెదుట మీరు కుద్దున గానీ లేదా మీ అనుమతి పొందిన న్యాయవాది ద్వారా గానీ హాజరు అయి. పై అర్జీ నందు మీ అభ్యంతరములు ఏవైన ఉన్న యెడల తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున కోర్టు వారు మిమ్మల్ని గైరుహాజరుగా భావించి ఎక్స్‌పార్టీ తీర్మానము చేయుదురని పై కోర్టువారి ఉత్తర్వుల మేరకు ఈ నోటీసు ద్వారా ప్రకటన చేయబడినది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది: 10/03/2023
స్థలం:కదిరి
ఎన్.సత్యనారాయణ గుప్త, వాదిపరం వకీలు, కదిరి

కదిరి అదనపు జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
O.S.NO:610/2019.
Between:
టి.యస్.నజీర్ @ తలుపుల నజీర్ ...వాది
మరియు
యం.రౌనత్ బేగమ్ మరియు యిరువురు ... ప్రతివాది
To
యం.హుసనారా బేగమ్ W/o అల్లాబకష్, D/o Late ముదివేడు అయూబ్ బాష, కుర్లకుంట వీధి, తిరుపతి, తిరుపతి జిల్లా అయిన నీవు పై దావా నందు 3వ ప్రతివాదిగా ఉన్నావు. నీ హాజరు నిమిత్తము, పైన తెలిపిన కోర్టు నందు 10-03-2023, 10-30 గంటలకు వాయిదా ఉన్నది. కావున మీరు యిరువురు, సదరు తేదిన ఉదయం 10:30 గంటలకు, పై కోర్టు వారి యెదుట మీరు కుద్దున గానీ లేదా మీ అనుమతి పొందిన న్యాయవాది ద్వారా గానీ హాజరు అయి. పై అర్జీ నందు మీ అభ్యంతరములు ఏవైన ఉన్న యెడల తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున కోర్టు వారు మిమ్మల్ని గైరుహాజరుగా భావించి ఎక్స్‌పార్టీ తీర్మానము చేయుదురని పై కోర్టువారి ఉత్తర్వుల మేరకు ఈ నోటీసు ద్వారా ప్రకటన చేయబడినది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది: 10/03/2023
స్థలం:కదిరి
ఎన్.సత్యనారాయణ గుప్త, వాదిపరం వకీలు, కదిరి

కదిరి అదనపు జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
I.A.NO.1220/2019 in O.S.NO:590/2019.
Between:
టి.యస్.నజీర్ @ తలుపుల నజీర్ ...వాది
మరియు
యం.రౌనత్ బేగమ్ మరియు యిరువురు ... ప్రతివాది
To
యం.హుసనారా బేగమ్ W/o అల్లాబకష్, D/o Late ముదివేడు అయూబ్ బాష, కుర్లకుంట వీధి, తిరుపతి, తిరుపతి జిల్లా అయిన నీవు పై అర్జీ నందు (Petition) 3వ ప్రతివాది (Respondents) గా ఉన్నావు. పైన తెలిపిన కోర్టు నందు 31-01-2023, 10-30 గంటలకు వాయిదా ఉన్నది. కావున మీరు యిరువురు, సదరు తేదిన ఉదయం 10:30 గంటలకు, పై కోర్టు వారి యెదుట మీరు కుద్దున గానీ లేదా మీ అనుమతి పొందిన న్యాయవాది ద్వారా గానీ హాజరు అయి. పై అర్జీ నందు మీ అభ్యంతరములు ఏవైన ఉన్న యెడల తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున కోర్టు వారు మిమ్మల్ని గైరుహాజరుగా భావించి ఎక్స్‌పార్టీ తీర్మానము చేయుదురని పై కోర్టువారి ఉత్తర్వుల మేరకు ఈ నోటీసు ద్వారా ప్రకటన చేయబడినది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది: 31/01/2023
స్థలం:కదిరి
ఎన్.సత్యనారాయణ గుప్త, వాదిపరం వకీలు, కదిరి

కదిరి అదనపు జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
O.S.NO:590/2019.
Between:
టి.యస్.నజీర్ @ తలుపుల నజీర్ ...వాది
మరియు
యం.రౌనత్ బేగమ్ మరియు యిరువురు ... ప్రతివాది
To
యం.హుసనారా బేగమ్ W/o అల్లాబకష్, D/o Late ముదివేడు అయూబ్ బాష, కుర్లకుంట వీధి, తిరుపతి, తిరుపతి జిల్లా అయిన నీవు పై దావా నందు 3వ ప్రతివాదిగా ఉన్నావు.నీ హాజరు నిమిత్తము, పైన తెలిపిన కోర్టు నందు 31-01-2023, 10-30 గంటలకు వాయిదా ఉన్నది. కావున నీవు సదరు తేదిన ఉదయం 10:30 గంటలకు, పై కోర్టు వారి యెదుట నీవు కుద్దున గానీ లేదా మీ అనుమతి పొందిన న్యాయవాది ద్వారా గానీ హాజరు అయి. పై అర్జీ నందు మీ అభ్యంతరములు ఏవైన ఉన్న యెడల తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున కోర్టు వారు మిమ్మల్ని గైరుహాజరుగా భావించి ఎక్స్‌పార్టీ తీర్మానము చేయుదురని పై కోర్టువారి ఉత్తర్వుల మేరకు ఈ నోటీసు ద్వారా ప్రకటన చేయబడినది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది: 31/01/2023
స్థలం:కదిరి
ఎన్.సత్యనారాయణ గుప్త, వాదిపరం వకీలు, కదిరి

కదిరి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
I.A.NO.1214/2019 in O.S.NO:585/2019.
Between:
టి.యస్.నజీర్ @ తలుపుల నజీర్ ...వాది
మరియు
యం.రౌనత్ బేగమ్ మరియు యిరువురు ... ప్రతివాది
To
యం.హుసనారా బేగమ్ W/o అల్లాబకష్, D/o Late ముదివేడు అయూబ్ బాష, కుర్లకుంట వీధి, తిరుపతి, తిరుపతి జిల్లా అయిన నీవు పై అర్జీ నందు (Petition) 3వ ప్రతివాది (Respondents) గా ఉన్నావు.నీ హాజరు నిమిత్తము పైన తెలిపిన కోర్టు నందు 30-01-2023, 10-30 గంటలకు వాయిదా ఉన్నది. కావున మీరు యిరువురు, సదరు తేదిన ఉదయం 10:30 గంటలకు, పై కోర్టు వారి యెదుట మీరు కుద్దున గానీ లేదా మీ అనుమతి పొందిన న్యాయవాది ద్వారా గానీ హాజరు అయి. పై అర్జీ నందు మీ అభ్యంతరములు ఏవైన ఉన్న యెడల తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున కోర్టు వారు మిమ్మల్ని గైరుహాజరుగా భావించి ఎక్స్‌పార్టీ తీర్మానము చేయుదురని పై కోర్టువారి ఉత్తర్వుల మేరకు ఈ నోటీసు ద్వారా ప్రకటన చేయబడినది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది: 30/01/2023
స్థలం:కదిరి
ఎన్.సత్యనారాయణ గుప్త, వాదిపరం వకీలు, కదిరి

కదిరి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
O.S.NO:585/2019.
Between:
టి.యస్.నజీర్ @ తలుపుల నజీర్ ...వాది
మరియు
యం.రౌనత్ బేగమ్ మరియు యిరువురు ... ప్రతివాది
To
యం.హుసనారా బేగమ్ W/o అల్లాబకష్, D/o Late ముదివేడు అయూబ్ బాష, కుర్లకుంట వీధి, తిరుపతి, తిరుపతి జిల్లా అయిన నీవు పై దావా నందు 3వ ప్రతివాదిగా ఉన్నావు.నీ హాజరు నిమిత్తము, పైన తెలిపిన కోర్టు నందు 30-01-2023, 10-30 గంటలకు వాయిదా ఉన్నది. కావున నీవు సదరు తేదిన ఉదయం 10:30 గంటలకు, పై కోర్టు వారి యెదుట నీవు కుద్దున గానీ లేదా మీ అనుమతి పొందిన న్యాయవాది ద్వారా గానీ హాజరు అయి. పై అర్జీ నందు మీ అభ్యంతరములు ఏవైన ఉన్న యెడల తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున కోర్టు వారు మిమ్మల్ని గైరుహాజరుగా భావించి ఎక్స్‌పార్టీ తీర్మానము చేయుదురని పై కోర్టువారి ఉత్తర్వుల మేరకు ఈ నోటీసు ద్వారా ప్రకటన చేయబడినది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది: 30/01/2023
స్థలం:కదిరి
ఎన్.సత్యనారాయణ గుప్త, వాదిపరం వకీలు, కదిరి